# గోద్రెజ్ నుంచి వీడియో డోర్ ఫోన్స్



**వీడియో డోర్ ఫోన్‌తో కైజాద్ ఇదుల్‌జీ, మెహర్నోష్ పిథావాలా, సతీష్‌కుమార్**

టీ.నగర్ (చెన్నై): గోద్రెజ్ సెక్యూరిటీ సొల్యూషన్స్ వైఫై ఆధారిత సీత్రూ ప్రో వీడియో డోర్ ఫోన్స్‌ను మంగళవారం చెన్నై మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంస్థ మార్కెటింగ్ సేల్స్, ఇన్నోవేషన్ గ్లోబల్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్నోష్ పిథావాలా మాట్లాడుతూ ముంబయి, కేరళ, గుజరాత్‌లలో ఇటీవల తమ ఉత్పత్తులను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ప్రస్తుతం నగర మార్కెట్లోకి ప్రవేశపెట్టిన సీత్రూ ప్రో వీడియో డోర్ ఫోన్లు వినియోగదారులను బాగా ఆకర్షిస్తాయని తెలిపారు. దీని ధర రూ.21 వేలని, దీన్ని ఇన్‌స్టాల్ చేసేందుకు వైఫై కనెక్షన్, స్మార్ట్ ఫోన్ ఉంటే చాలన్నారు. అనంతరం దీని పనితీరును వివరించారు. తమ సంస్థ ఈ ఏడాదిలోగా 25 శాతం ఆదాయాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆ సంస్థ సౌత్ సేల్స్ జోనల్ హెడ్ కైజాద్ ఇదుల్‌జీ, తమిళనాడు సేల్స్, హెడ్, ఏజీఎం, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.